# Semester – I

## Course 1: సాహితీ వసంతం

**అభ్యసన ఫలితాలు**

1. తెలుగు సాహిత్యం యొక్క ప్రాచీనతను, విశిష్టతను గ్రహిస్తారు. తిక్కన కాలం నాటి భాషా, సంస్కృతులను, రాజరిక విషయాలపట్ల పరిజ్ఞానం సంపాదిస్తారు.
2. శతకసాహిత్యంలో కనిపించే నైతిక విలువలను, సార్వకాలిక సామాజిక, మానవీయ విలువలను గహిస్తారు.
3. జాషువా రచనరీతిని, ఆధునిక సాహిత్యంలో పద్యరచనాశిల్పాన్ని, పేద-ధనిక వ్యత్యాసాల విషయంపై కవి చేసిన పరిశీలనను గమనిస్తారు.
4. వచన కవిత్వంలో ఆధునిక కవుల భావవ్యక్తీకరణ వైవిధ్యాన్ని, సమకాలీన జీవన ఇతివృత్తాలను తెలుసుకుంటారు.
5. నిరుపేదల జీవన పోరాటాలను, సమాజంలో సేవా దృక్పథాన్ని, మానవీయ విలువల అవసరాన్ని గ్రహిస్తారు.
6. ప్రాచీన కావ్యభాషలోని వ్యాకరణాంశాలను అధ్యయనం చేసి భాషాసామర్థ్యాన్ని పెంపొందించుకుంటారు.

# Semester – II

## Course 2: సాహితీ కుసుమాలు

**అభ్యసన ఫలితాలు**

1. భక్తి తత్త్వాన్ని తెలుసుకుంటారు. పోతన రచనాశైలిని, తెలుగు భాషా భావవ్యక్తీకరణ సంపదను అవగతం చేసుకుంటారు.
2. తెలుగు కావ్యపాక్రియను, కంకంటి పాపారాజు కవిత్వ వైశిష్ట్యాన్ని, రామాయణంలోని కర్ణరసాత్మక సన్నివేశాలను అర్థం చేసుకుంటారు.
3. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుంటారు. జీవకారుణ్యభావనలను గ్రహిస్తారు.

4. విద్యా వ్యవస్థలో ఎదురయ్యే సవాళ్లు, మార్పులను, విద్యార్థుల వ్యక్తిగత వైవిధ్యాలను తెలుసుకుంటారు.
5. తెలుగువారి జానపద కళారూపాల ప్రాధాన్యతను అవగతం చేసుకుంటారు.
6. ప్రాచీన ఛందస్సులు, అలంకారాల విశేషాలను తెలుసుకుంటారు.

# Semester – III

## Course 3: సృజనాత్మక రచన

**అభ్యసన ఫలితాలు**

1. తెలుగు సాహిత్య అభ్యసన ద్వారా నేర్చుకున్న నైపుణ్యాలను సృజనాత్మక నైపుణ్యాలుగా మార్చుకోగలరు. భాషా తత్వాన్ని, భాషా ప్రాధాన్యతను, వాక్యాల ప్రాముఖ్యతను అవగతం చేసుకుంటారు. మౌఖిక, లిఖిత వ్యక్తీకరణ ద్వారా భాషా నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకుంటారు.
2. సృజనాత్మక కవిత్వం (పద్యము, వచనము) మరియు కథలు రచించగలరు.
3. సృజన రంగంలో, ప్రసార మాధ్యమ రంగాల్లో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోగలరు.
4. భాషా నైపుణ్యాలను అలవర్చుకొని, సృజనాత్మక రూపంలో వ్యక్తీకరించగలరు. మంచి వ్యాసరచన నైపుణ్యాలను పెంపొందించుకుంటారు.
5. సాంకేతిక రంగంలో తెలుగు ప్రాధాన్యత గురించి అవగాహన పొందుతారు.